విమల.

(అయిదంకముల నాటకము)

ఇది

తఱటూవు బాపిరాజకవిచే రచింపఁబడి,

ఉమ్రె ఆలీషాకవిగారిచే సరి...



మ॥రా॥శ్రీ వల్లూరి వెంకన్న గారికి

కృతిగా నొసంగబడి,

వారి ద్రవ్యసహాయమున బ్రకటింపఁబడినది.

పిఠాపురవాస్తవ్యులగు

ఉమ్మెత్తల కేశవకవిచే రచింపఁబడి

వల్లూరి వెంకన్నగారికి

కృతిగా నొసంగబడి వారిద్రవ్యసహాయమున

ప్రకటింపబడి,

శ్రీరామాప్రెస్ నందు ముద్రింపబడెను.

రాజమండ్రి.

1930

విమల

అను

అయిదంకముల నాటకము.

ఇది,

తరక్షువు శాపిరాజకవిచే రచింపబడె,

ఇందువచ్చుపాత్రలు.

సూత్రధారుడు:—నటకుడు

దురాచారుడు
అనారోగ్యుడు
}:—సోధకులు

విద్యాధరుడు:—గోపాలునితండ్రి

వీరనారాయణ
వెంకట్రావు
నరసింహారావు
}:—ధర్మకర్తలు

గోపాలుడు:—విమలకుమారుడు

వేణుగోపాలమూర్తి:—భగవంతుడు

రామవర్మ:—బడిపంతులు

ఖుస్రూకాను
రంగడు
సుందరం
దీక్షితులు
తిరుపతిరాజు
అనంతుడు
}:—బడిపిల్లలు

అర్చకుడు:—పూజారి

స్త్రీలు.

నటి:—సూత్రధారునిసతి

మృత్యుదేవత:—సోధకురాలు

విమల:—కథానాయిక

చకోరిక:—విమలచెలికత్తె

శ్రీ

శ్రీ కా ర ము

ఉ. శ్రీకరమాలతాంత మొక ♦ చేడియకివ్వ సిగన్ ధరించి యు
స్తోకవిలాససంతసము ♦ తో మలదూగుచు శౌరి పాదముల్
చేకొని యెత్తు రుక్మిణియ ♦ శేషవిశేషవిలాస సంపదల్
గైకొని బ్రోచు నిత్యము సు♦భాస్వరమొప్పగ వెంకనాఖ్యుసిన్.

వి ష్ణు స్తు తి

ఉ. భక్తులబ్రోచు ఉత్తగుణ♦సాయామటంచు దలంచి నిత్యమున్
భక్తపరాయణుండనగ ♦ బన్నగ శ్రీకరుణాకరుండు స
ద్భక్తహృదాబ్జవాసి యగు ♦ పాలకుడవ్యయుడప్రమేయు డ
త్యుక్తుడు వెంకనాఖ్యుని స♦మగ్రహితసంపదలిచ్చి గాచుతన్.

శి వ స్తు తి

ఉ. ఎవ్వనికేను మోములు మ♦రెవ్వని కిద్దరు ముద్దుపుత్రికుల్
ఎవ్వని యిల్లుకొండ యనగ ♦ నెవ్వని మేను లతాంగికిచ్చె యిం
కెవ్వనిభూషణంబు లిల♦యందు భయంబుగలుంగజేయు నా
పువ్విలుకాని వైరికను ♦ పూజ్యతి నేలెను వెంకనాఖ్యునిన్.

గౌ రీ స్తు తి

చ. మగనిశరీరమున్ గొనిన ♦ మానినిముద్దులమోహనాంగిమేల్
నిగనిగ తళ్కులన్ వెలయు♦నీటగు మేల్మిపసిండి సొమ్ములన్
తగధరియించి మిక్కుటను ♦ దారత భక్తుల నెల్లగాచు నా
మగువ నిరంతరంబుయశ♦మానసిరుల్ నిడు వెంకనాఖ్యుకున్.

బ్రహ్మస్తుతి

చ. నిజపురి పాలకుండు కమ • నీయ జలోద్భవ సంభవుండు వా
విజన మనఃప్రియుండు తరు • ణీమణి వాణిధరుండు వున్నతో
ద్భుజబలశౌర్య ధైర్యసుర • భూషణు"డగ్రిజవేల్పు నిత్యముఃగా
సుజనవిధేయుడైన కృతి • స్వామిని బ్రోచుత సంపదాళిచే.

గణపతిస్తుతి

గీ. దీర్ఘపరిణవాన్వితాకార • దివ్యనామ
రూప మెవ్వాని భజియింతు • నాపరేసు
నమితగుణరూపు డత్యంత • నార్యవేల్పు
డైన గణపతి వెంకన్న • నవనిగాచు.

సరస్వతిస్తుతి

క. పల్లవ మృదుకోమలి విధి
యిల్లాలు గుణావతంశి • యిల భక్తుల హృ
త్పుల్లమున కరుణ జూచెడు
తల్లియె వెంకన్న నెపుడు • దయగాచు నిలగా.

కృతిపతివంశ వర్ణన

అపరిమితానంద దాయకంబుగా నా యొనర్చబూనిన
విమల యను నాటక క్రమమునముందుగా కృతికర్తవంశ వర్ణన.

వల్లూరి వెంకన్నగారి వంశము

గీ. ధరను వల్లూరి కులసుధా • కరమునందు
బుట్టిరెందరో రత్నము • లట్టుపగిది

యందు బుచ్చన్న యనెడు నా ♦ మాంకితుండు
యుద్భవంబయ్యె సీతక ♦ రుని విధాన.

క. ఆతనికిని యల్లమ్మను
నాతలిరులబోడిగూడ ♦ యానందముతో
ఖ్యాతిగ పుత్రుని గాంచిరి
యాతడు వెంకన్న పత్ని ♦ యచమ్మధరణ్.

ఆ. అట్టి వెంకనాఖ్యు ♦ కచ్చమ్మకును పుత్రు
డుదయమయ్యె మంచి ♦ సుదినమందు
అంతనుంచి పెక్కు ♦ యానంద మొదవుచు
జలగె సీతకరుని ♦ చందమునను.

క. నిబ్బరమగు ధైర్యంబును
తబ్బిబ్బిసుమంతలేని ♦ దాతయు కలలో
దబ్బరలాడని వాడును
సుబ్బయ్య యనంగనా వ ♦ సుంధర బరగెన్.

సీ. సుబ్బయ్య యను మాట ♦ సూక్ష్మమేగాని యా
తడుజేయు దాతృత్వ ♦ మనని లేదు
సుబ్బయ్య యను మాట ♦ సులువె యౌగాని యా
తని సాహసంబును ♦ దలచలేము
సుబ్బయ్య యను మాట ♦ నబ్బురేగాని యా
తని యుదారత్వంబు ♦ దరచలేము
సుబ్బయ్యయను టతి ♦ సొంపెయే గాని యా
తని నిర్మలత్వంబు ♦ దాచలేము

గీ. సుబ్బయామాత్యుండె యిలమీఁద • సూర్యసుతుఁడు
సుబ్బయామాత్యుండె యిందురిని • సుతుఁడనదగు
సుబ్బయామాత్యుండె కరువలి • సూనుఁడగుట
సుబ్బయామాత్య కేసగు • సుమ్ము భువిని.

ఆ. రవికి చాయయట్లు • రాముని సతియట్లు
పుష్పవలచు తావి • పోలుపయట్లు
వీరమాంబయనెడు • విమల సతీరత్న
మమరె వీరిసుగుణ • మరయతరమె.

మ. ధర్మపైనుండు నదేది లేదనుచు సు•ద్ధత్వంబులో నెంచి యీ
ధరణిఁ బీదల సాదువర్యులదగ • దాక్షిణ్యతన్ గాచు ధీ
కరుణా పూర్ణపవిత్ర సత్యమతిగా • కంసారి నే నిత్యమున్
స్మరియించంగల వీరమాత ధరలో • స్వచ్ఛన్న నిత్యాత్మయై.

గీ. క్షీరనీరములును గూడు • చెలువమట్లు
వీరిదాంపత్యమున కతి • విమలులైన
ఏవురుదయించె సుతులు పృ • థ్వీతలమున
పాండుపుత్రులకైవడి • ప్రభ జలంగ.

వల్లూరి వెంకన్న

సీ. వారిలో నను సదా • చారపవిత్రుఁడై
దనరారు వాఁడును • దైవబలుఁడు
మృదుమధురాలాప • ములు బల్కు వాఁడును
నిర్మలమాటల • నెగడువాఁడు

సత్యగుణంబే ప్ర ♦ శస్తముం జేసినవాడు
పరులదూషించని ♦ సరసనరుడు
విభవసంపన్నుడై ♦ విర్రవీగనివాడు
శుభకార్యములజేయు ♦ గౌరవ్రవాడు

గీ. జగముగ్రుంగిన ధైర్యంబు ♦ చెదరనీడు
కానిపనిగల్గు నోటను ♦ కాలునిడడు
పనియులేకున్న నొరులతో ♦ బలుకబోడు
అట్టివల్లూరి వెంకన్న ♦ సనిగలిగె.

సీ. దైవకార్యమటన్న ♦ తలదాల్చి సంతోష
ముట్టిపడంగ పై ♦ బ్లుబ్బువాడు
కమధేనువై కన్న ♦ కిసుమున్న ప్రేమతో
గలసధాన్యములిచ్చి ♦ గాచువాడు
కాంపౌండుషనట్టి ♦ గైకోనపోవక
సద్వృత్తపరుడై ♦ మరువాడు
సిరియున్న జనికడు ♦ చలనోనలేకె
పనయుపిరినరుడై ♦ నెలయువాడు

గీ. కమ్మవారిలో సత్కీర్తి ♦ గాంచువాడు
తండ్రికన్నను ఘనకార్య ♦ తత్పరుండు
అరయవల్లూరి కులసుభూ ♦ షణుడనంగ
వెంకటేశ్వర నాయుడై ♦ వెలసెనిలను.

ఉ. ధీరుడు సద్గుణాకరుడు ♦ దేవునియందతి భక్తిగల్గు వా
డారయనిట్టి పుత్రుడన ♦ యంబగుటర్ దగ తల్లిదండ్రికిన్

దారులు మంచివాటబెడి ♦ దంబగు కీర్తిజగంబున్రాకటల్
కారణమౌను ఎందరిల ♦ గల్గిరో పోయిరో వారిలెఖయే.

గీ. విమలసుగుణుండు సకల వి♦ వేకియైన
వెంకనాఖ్యునకొక పత్ని ♦ వీరమాంబ
యనెడు స్త్రీరత్నమొనగూర్చె ♦ ఘనతమీర
స్వర్ణమునకును తావి పో ♦ సంగురీతి.

సీ. పతియె దైవమటంచు ♦ భావించు యిల్లాలు
పతిమాటవలదాల్పు ♦ పద్మగంధి
కఠినవాక్యములు ప ♦ ల్కుట నేరనిలతాంగి
వికటముల్ నుడునని ♦ వెలదిమిన్న
మరపునైనయబద్ధ ♦ మాడని తన్వంగి
నిత్యసంతోషాన ♦ నీయసుదతి
పల్కులతేనియల్ ♦ జిల్కెడుసుదవతి
పరులసోదరులట్లు ♦ బలుకులతన్వి

గీ. ధర్మగుణముల వర్తించు ♦ నిర్మలాంగి
జీవహింసకు చోరనట్టి ♦ చేడెమిన్న
లేమివారల కడుప్రేమ ♦ నోముచెలువ
వీరమాంబయె కులమున ♦ పేరుగాంచె.

గీ. వీరలకు పుత్రుడొకడుయు ♦ దారగుణుడు
సద్గుణాకరుడమల పవి ♦ శస్తనామ
డతులితానంద మూర్తియై ♦ యలరువాడు
బాడమె వీరాభిజనామంబు ♦ పొందుపడగ.

గీ. యిట్టిపతిసుతులను గని • యింపుమీఱ
ధరగృహస్థాశ్రమపు ధర్మ • తతులనెల్ల
గడపుచునుయొక్క నాడతి • గౌరవముఁ
నన్నుగనుగొని యిట్లనె • విన్నపమున.

గీ. శ్రీహరిచరిత్ర సర్వాఘ • చలనమంచు
పెద్దలు వచింతురాకథ • పెంపుజేసి
కృతియొనర్చుము నాపైని • గుణవిశాల
ధరతరక్షువు బాపిరా • ద్వారకవీంద్రా.

అనిననన్ను సగౌరవముగా కోరి నాకుకొన్ని కార్యముల యందు దారగుణ స్వభావుండై మేలుజేయుటయు, శ్రీహరి కథాకృతి కుతూహలా యత్తచిత్తుడౌటకున్న, నాకెంతయో సంతోషదాయకంబై యేతెన్మాత్మ్యలకు లభించని యీవేణు గోపాలుని చారిత్రము కృతిగా యొనర్చుచున్నాడను. గావున యీపరాత్పరుడు విమలావిద్యాధర గోపాలునగాచు తెరంగున వెంకన్న, వీరమాంబ, వీర్రాజు మొదలగువారలనుగాచి రక్షించుచు సర్వసంపద లొసంగు గావుతపరి.





విమల

నాంది.

(సూత్రధారుఁడు ప్రవేశము)

సూ—(సభజూచి) ఇట్టిశ్రీకాగ్రిగణ్యులమనంబే యుపాయం
బున నానందంబు గలుగఁజేయ గలుగుదును, ఏకార్య
మునకుధర్మపత్ని సహాయ మెక్కుడు ననుకూలముగదా!
(తెరవంకజూచి) నటీ! నీయలంకారము పూర్తియైనచో
ఒక్కసారి యిటురమ్ము.

నటి—(ప్రవేశించి) నాథా! నమస్కారము. అలంకార ధారి
ణగుటచే జాగైనది క్షమించి నన్ను బిలచుకార్యము
(జూచి) ఓహో! తెలిసినది. నాటకప్రదర్శకులుగా
నున్నారే.

సూ—నటీ! చెప్పకియే తెప్పకొనినందులకు యీహారితోష
కము. గైకొని, ఏనాటకము ప్రదర్శనీయమో దెల్పుము.

నటి—నాథా!మీకన్న నా కెక్కుడు తెలియునా! అయిన
తోచినది.

క. విమల యను నాటకంబే
క్రమమగు నీసభకునెల్ల • కమనీయ్యముతో
భ్రమియింప జేయుగావున
యమితానందంబుదాని • నామమునాథా.

సూ—ఇదియే కవిచే వ్రాయబడినది.

నటి—తరతఃబ్రు బాపిరాజకవిచే వ్రాయబడి తాపేశ్వరపు వాస్తవ్యులగు వల్లూరి వెంకన్నగారికి కృతియొసంగ బడినది.

సూ—అట్లయిన ప్రకృతప్రబంధ్యమయ మైనదియే. ఇకజాల మేల గాని, యేది యీవసంతమునకు దగినట్లునామృదు మధురగాన మొక్కపాట జేయుము.

నటి—మునుపటియంత శ్రావ్యముగా యుండకున్నను తమ యాజ్ఞానుసార మట్లనే పాడెదను.

తోడి—ఆదితాళం.

ప॥ యీవసంతము । మహియమృతమ్ము కను
పావనంబు చేసి యలరు । ప్రియమలరాంతము॥

1. కోకిలములు శాఖలపై । హాయిగ కాకములుజేరి
భీకరముగ దరుమరాగ । ప్రియభయమందుచు చిలుకలు
కేకలువేయగ గోవిలు । కోరగంతులిడుచుండగ
చీకాకైభృంగసమితి । చలరేగగ పక్షిగానములు
యీకాలంబనకను పొద । లిగురొత్తగ యలరునట్టి ॥యీ॥

సూ—రమణీలలామ! నీవాగ్భూషణమునకు తోడుగా కంఠభూషణముగై కొనుము (పూలచెండవేయును.)

నటి—నాథా! నన్నింత పెద్దజేయ నెందులకు. మీదానురాలనుగద.

సూ—అవును అందులకే యట్లలంకరించితిని. తప్పేమియున్నది.

నటి—సరియే మీచిత్తమున కన్యథాయత్తంబున్నదా. నాథా! మనయాలశ్యమునకు మూపరులు. విసుగుజెందుచున్నట్లు పొడచూపుచున్నది. మన కార్యమున కుపక్రమింతమా.

సూ—అవునట్లనే మనమిక పోదము.


(అందరు నిష్క్రమింతురు.)





విమల

ప్రథమాంకము.



(దురాచారుడు ప్రవేశము.)

దురా—అయ్యలారా! నేనెవ్వరినో మీకెల్లలకు గోచరమైనదా! నానోటనుడువనిదే, దురాచారుడని పొడగట్టు నావ్యక్తియే మీకు వెల్లడి చేయగలదు. నేనీప్రపంచమంతట యిప్పుడు నిండ తాండవమాడు చున్నాను. కొందరు శుంఠలు.

గీ. ఇల్లలికి మళ్ళుగట్టి పై ♦ నీళ్ళుబోసు
కొని వ్రతంబులు జపములు ♦ యనుచు చాల
కష్టములు పాలబడియు మా ♦ ర్గతను మెలగు
మానవులకెంత దురవస్థ ♦ గానయ్యె.

జగతిపై బుట్టినది మొదలు చచ్చుపర్యంతము స్త్రీపురుషవిచేష్టితప్పు, జాతిభేదమేమిటి, నీతిదాయకమేమిటి. సర్వమొకటియే, కాని, నేటికి నాపట్టులో, నొక్కటి నిష్ఫలమగునట్లు తోచుచున్నది. యీ విద్యాధరుని సదాచారత్వమెంత మార్పుప్రయత్నించినను విఫలమయ్యె. తన భార్యయో, మగని యుక్తనుమే, బెంచుచున్నది గాని, నా మాయలో బడుటలేదు. కానీ! యెన్నటికైనను, చేజిక్కకుండునా? యెప్పటికి తన

యాటలేసాగునా? చీమచొరరానంతచోటు దొరకిన మద
పుటేనుగును లాగకుందునా! నాకు తావుదొరకిన గాని
మా యనారోగ్యునికి చోటులేదు. అట్లు లేకున్న, మా
రాజుగారింట గదా, గదా, మ్రోగినేరదు. మా రాజునకు
ప్రథమశిష్యుడను నేనేగదా! యన్యరోగము కూడదు.
పిమ్మట యేమగునో. (నిష్క్రమించును.)

(అనారోగ్యుని ప్రవేశము.)

అనా—బళే! ప్రభుశక్తిమన్న యిట్లుండవలయును. నీదగ్గర
నుంచి సామజమునకును, నాప్రియశిష్యులుగదా! ఎక్కడ
జూచినా నాదియే మహిమ. ప్రతివైద్యుడు, ప్రతి
యుద్యోగి, [illegible], పోయేల ప్రతిమానవుడు
నాదాసుడు, నాప్రభావమట్లు విస్తరిల్లు కొరకే, కొన్ని
అనారోగ్య సామ్రాజ్యములు నాపేరనే పన్నియుంటివి.
వాట్లను జిక్కిలి పరాప్రదేశము. అవి యేమిటో తెలి
యునా? కంటబడిన కాఫీహోటలును నిత్య తీరవల
యును. రాత్రి జాగారణము, పగలునిద్ర, వేదప్పిం
చుట, అనేకభోజనము, సుఖముత్రసకాలస్తంభనము,
మాయాకల్పిత ప్రసక్తులు, పరదారాధరచుంబనము,
పరధనాపేక్ష విశ్వప్రియమన్నవి. యివన్నియు నాకుప
కారములేగదా? పూర్వపుట్ల యిట్లు నా పుట్టినిల్లే
యన్ని ప్రత్యహాలు [illegible] కేవలము యీ విద్యా
ధరుడు మాత్రము నాచే చిక్కకున్నాడు.

గీ. పెక్కుయత్నంబు జేసిన • చక్కనైన
దారిదొరకియు నాకోర్కె • దీరకున్న
పిమ్మట యనుంగు మృత్యువు • సమ్మతమున
మా మహారాజునకు తృప్తి • బరపకున్నె.
నాయత్నలోభ మెందులకు. వెంటాడుచునే యుందును.
అణువంతచోటు దొరకిన ఘటకుడు లాగవచ్చును.

(నిష్క్రమించును)

(మృత్యుదేవత ప్రవేశము.

మృ—బలే! నేను మృత్యుదేవతననే పేరు నాకెవరుబెట్టిరో గాని
నాపేరునకు తగినపని. పలికెరిగిన పరిచారకులు. పరిచార
కత్వానికితగిన దేశాచారము. నాకు జాలి, దయయను
నవి సృష్టించ మరచిన బ్రహ్మదేవునకు, సాష్టాంగనమ
స్కారము. భార్యయెంత యేడ్చిన భర్తను, భర్త
యెంత వగచిన భార్యను, తల్లియెంత యేడ్చిన పిల్లలను,
పిల్లలెంత యడలిన తల్లిని, మిత్రులెంత యుండిన, స్నేహి
తుని, స్నేహితులెంత యడలిన, మిత్రుని, ప్రభువెంత
యుడికిన ప్రజలను, ప్రజలెంత యేడ్చిన, ప్రభువుని,
విడదీయక తీరదను. యెన్ని జేసిననేమి. వినులా విద్యాధరుల
వద్ద మావాన్లకు నిలుపనీడలేదు. అందుచే నాకు
చూచుటకైన యవకాశము గానరాదు.

గీ. నిత్యమును నెంటు దినుగాడె • నేర్పుమీర
జూచుచుండిన యుండును • దోమ వోటు

ప్రథమాంకము.

యత్నలోభంబు జేయుట • యేల సాధ్య
మైనమట్టుకు యోచించ • మంచిగాదె.
క్రియకు మనకు పనిగలుగ కుండునా! అది మాత్రము
తప్పదు. (నిష్క్రమించును.)

ప్రథమరంగము.

స్థలము

బ్రాహ్మణగృహము.

(విద్యాధరుడు విషాదముతో)

విద్యా—ఆహా! కాలమెంత వైపరీత్యమైనది.

చ. ధనికుని పేదజేయు, కడు • ధార్మిక బుద్ధిగలాని నీచుగా
నొనరుచు, దుష్టమానిసిని • నున్నతుగా నియమించు జ్ఞానున
జ్ఞునిగ బరిష్కరించు, సతి • కుచ్ఛితు సజ్జనునట్లు జేయునే
మనగలవాడ, నీకలియు • గాన్వయ మీగతినుండె నీశ్వరా.

అఖండైశ్వర్యమున దులదూగు నాకు, దాస దాసీజనంబులతో
వర్తించు యీనిరుపేదకు, పరాత్పర ధ్యానార్థినై మె
లగు నీనిగమవేద్యునకు, నేటికి శ్రీమన్నారాయణ
స్మరణ పాదసరసీరుహంబుదక్క, యించుకయైన సన్న
రనంబు గానరాదుగదా? నావిచారము నాయర్థాంగికి
పొడకట్టకుండ ప్రవర్తించుచు యెంతవరకిట్లు కాలంబు
గడుపవలయునో, దోచకున్నది. (ఆలోచించి) సరియే

అన్నిటికీ యా శ్రీరంగడే గలడు. (ప్రిక్కకు జూచి) అదుగో నాపేరియసి పూజాద్రివ్యములుగొని వేణుగోపాలదేవునర్చించుటకు వచ్చుచున్నది. విచారముడిగి యుండవలయును (ప్రకాశముగా)

విమల—(తనలో) మాయున్నతదశ మారినప్పటి నుండియు, ఏవేళ కేవిచారమున మునుగులాడునో యని, క్షణకాల మైనను విడనాడక, వెన్నంటియుంటిని. నేడుగోపాలు నర్చించుటకు పూలకై బోయియుంటి. నేమయ్యెనో! (దగ్గరకువచ్చి) నాథా! యేమి యోచించుచుంటిరి.

విధ్యా—(చిరునవ్వుతో) ఏమియులేదుగాని, వేణుగోపాలు నర్చించు సమయమైనదా సరే! త్వరగా పూజించుము. మనకతడేకదా యాప్తమిత్రుడు. యికవేళ యతిక్రమించిన, అనారోగ్యము గలుగును. త్వరపడుము.

విమ—దేవా తమ యాజ్ఞానువర్తినై దేవునర్చించి ప్రియసతికాలంబుననే వచ్చెదను. స్నానముగావించి సిద్ధముగానుండుడు.

విధ్యా—మంచిది పోయిరమ్ము.

చకో—వేళయతిక్రమించినది. బ్రిసాదము తీసుకొనక, యుపవాసములని వ్రితములని గల్పించుకొని నీగర్భస్థశిశువునకు కష్టము గలుగ జేయుచుంటివి త్వరపడుము తల్లి.

విమ—చకోరికా యేమిటాతొందర భగవంతుని పూజ నిరాకరించుచుంటినా. గర్భజులు మాత్రము భగవదనుగ్రహా

లుగారు యోచించుచు (నడచును, తెరలేచును, వేణు
గోపాలమూర్తి యాలయము.)

అర్చ—ఏమమ్మా యింత యాలస్యమైనది. పూజజేసుకోనుము.
(లేచి యివతలకువచ్చును) అబ్బా యేమి యీసదా
చారసంపత్తి, సుచియన్న నీమెనుజెప్పి చెప్పవలయును.

విను—(పూజసేసి, హారతికర్పూరం వెలిగించి, కొబ్బరికాయ
కొట్టి, నివేదనచెల్లించి, నిలువబడి, హస్తములుజోడించి)
ఓసకలప్రాణాధార! పరాత్పరా! సర్వేస్వరా! పరమ
పురుషా!

బారునా— రూపకం.

ప॥ గోపబాల శ్రీనితిలోల । కాపాడుము కరుణాకరా

అ॥ నీపదయుగమె సమ్మతి । నిర్మలాత్మబ్రోవుమా ॥గో॥

1. దీనజనులపాలిపెన్ని । దానమాం మొరాలకించు
నీనామామృతము గోరిలి । నిర్మలమతినై తిదేవా ॥గో॥


గీ. శ్రీరమానాథ భక్తుల ♦ చేరిబ్రోవ
కంకణముదాల్చిపట్టి శ్రీం ♦ గారపురుష
దీనురాలను నన్నుబ్రోవ ♦ దిక్కునీవె
గాన రక్షించి యాపదల్ ♦ గడపుమయ్యా.

మహాత్మా జగదేకవీరా! శరణాగతరక్షణబిరుదాంక!
మహామహిమాత్మకా! మాంపాలయ! మాంపాలయ!
(నమస్కరించి) మహాత్మా శలవు.


అర్చ—జాగ్రత్తగావెళ్ళుము. అమ్మా మరచితిని నిలువుము (లోనికివెళ్ళి పాదుకలుతెచ్చి) గంటవాయించి పాదుకలు విమల శిరస్సుపై బెట్టును.)

విమ—నాయనా! శలవు. (నిష్క్రమించును.)

అర్చ—యీ [illegible] వెళ్లాలు. యెంతకష్టమైన, యెంతవ్యయమైన సరేగాని, దేవునిపూజించకపోవడము. మా యింటిలో, [illegible] (నొసలుగొట్టుకొని) నాఖర్మము. (నిష్క్రమించును.)



ప్రథమాంకము — ద్వితీయరంగము.



కచేరిహాలు.

వీరనారాయణ, నరశింహారావు, వెంకటాద్రివు ప్రవేశము.

వీర — నరశింహారావుగారు! చూచినారా మన విమలా, విద్యాధరులదాంపత్యము. దంపతులన్నవారలేగాని, అన్యులకాయనురాగము కుదురునా? ఏమి! ఆమెపతిభక్తి.

గీ. పతినిరీక్షణమైన బాయదా! పడతిమిన్న
జాయనొకలిప్తయును విడ ♦ జాలడతను
పురుషులను సోదరుల యట్లు ♦ పువ్వుబోండ్ల
మాతలట్లుగ జూచు దం ♦ పతులు సతము.

స్వధర్మము నెప్పుడు విడువక, ఆరోగ్యవంతులై వర్తింతురు.

నర — అందులకేగద మనపురి వారలందరు పూర్ణదయార్ద్రదృష్టులై వారికుటుంబముకు దగిన చందా యేర్పరచిరి.

వెంక — మిత్రులారా! వీరలను జూచిన యెట్టి కటికివానికైనను కరుణజనించక మానదు. మనబోండ్ల కొకలెఖయా! వారి సహజసదాచారసౌజన్యాతి దాంపత్యమాధుర్యము నెన్న శేషునకైనదరమా?

గీ. శ్రావిస్వర్ణమునకును ర ♦ త్నమున కసువు
బుద్భవంబగురీతి నీ ♦ యుర్వియందు

దంపతుల గూర్చినట్టి వి • ధాతవెన్న
వశమెవీరలకుఁగా సరి • వారు గలరె.

నర—వెంకటాద్రిగారు! జన్మమెత్తినందులకు కావలసినదేమిటి? మంచియేకదా?

చ. గురువులయందుభక్తి బుధ•కోవిదులందు వినమ్రతత్వమున్
సరసవచో విలాసులై • దసఖ్యత, పెద్దలయందు ప్రేమయున్
పరవనితాదిపై జనని • భావము పేదలయందు ప్రీతి యుఁగా
కరుణగలట్టి మానవుడె•గాను కృతాత్ముడనౌ జగంబునన్.

జన్మమెత్తి, కూపస్థమండూకముగతి, సంసారసాగరంబున బడి, సజ్జనసాంగత్యము త్యజించి, దయాదాక్షిణ్యము లరోసి, మంచిచెడ్డలులేక, పాపపుణ్యములనక, వర్తించు జన్మ కాల్పనా! నాదియే ప్రతిజ్ఞయని, విఱ్ఱవీగుమూఢ జనులేటికి, యుపకారమనునదే యున్నతదశ.

వీర—(తనలో) యీ మహాపురుషుడెప్పుడు, మంచికే యోచించుచుండును. అందులో, యీ పుణ్యదంపతులయందదపారకరుణ.

గీ. జనులనందర సమకూర్చి • శ్రద్ధబూని
లోటులను దీర్చి హితముల • పాటుకోరి
నట్టివోటను గృహమును • గట్టి యిచ్చి
మంచిచెడ్డలనరయు న • మ్మాన్యుడెపుడు.

(ప్రకాశముగా) నరశింహారావుగారు, మీకటాక్షమువల్లగానే

ఆవేణుగోపాలమూర్తికూడా, దయయుంచి, పుత్రరత్న
ముసు ప్రసాదించినాడు.

నర.—మిత్రమా! మనదయ యెంత? మనయత్న మెంత? సర్వస్వ
ము నాపరాత్పరుని దేభారము. ఆబాలకుని వేణుగోపాల
నామమున, గోపాలుండని బిలుచుచున్నారు.

వెంక.—ఏమి! అతని పేరు గోపాలుడా! ఆహా! పేరునకు తగిన
గుణమే మిత్రులారా! ఆబాలకుని నడవడిక చూచి
నారా? ఉదయమున లేచి, కాలకృత్యములు దీర్చుకొని,
బడికి ప్రయాణమై పోయి గురువు ననుమతి వడసి
వర్తించుచు కమంగను నారోగ్యవంతుడై యున్నవాడు
అదిగాక.

సీ. తోటిపిల్లలగూడి • యాటలాడగబోడు
యుల్లరోరేక గ్రహాంబుచేరు
తల్లి బెట్టినయట్టి • దానినే గైకొని
పరితుసంతోష భా • వనముజూచు
ఊరకేగిన తండ్రి • జేరగేమాయునిను
పాదోదకముచేత • బట్టుబడును
కలువరించునైన • కల్లలాడినయట్టి
పాలబుగ్గల గల్గు • పసిడిసూరవ

గీ. నిన్నమొన్నను బడులలో • మన్ననాడు
తరగతులకెల్ల మేటియై • దగినాడు

తల్లిదండ్రుల కనుభక్తి • తలచువాడు
గోపబాలుడు బుద్ధు[illegible] • కోనిమంతు.

నర—వెంకటాద్రిగారు! దీనికెంత [illegible] మొందులకు? పువ్వు
మల్లి, తావి మల్లి యుండునా? తండ్రిగారు కనుబీద
స్థితిలోనున్న, [illegible] చూచితిరా? స్మృతి
సభ[illegible] అప్పుడు [illegible]? రేపటిరోజున మన
రామశర్మగారి యింట్లో పునస్సంధానకార్యమట. పా
పము [illegible] ముఖ్యమే. తగిన
యుపకారము [illegible] నెరవేర్చవలయును.

వీర—అప్పుడే! [illegible] వచ్చిన తరువాతనే మన
గ్రామము [illegible] యున్నది.

వెంక—పిల్లలకు [illegible] పంతులు
గారిలోనే యున్నది. [illegible]

ఉ. చక్కగ [illegible] • [illegible] బోధగయోచెప్పి బుద్ధికిం
పెక్క[illegible] • [illegible] గల్గురోజులం
చొక్కడు, [illegible] • [illegible] లోనకొక్క చోటయి
లెక్కగ [illegible] • [illegible], వాసి కెక్కునే.

నర—[illegible] గారు. చాలబాగుగా
బోధచేస్తారు. [illegible] గలదు. సరిదీనికేమి.
[illegible].

వెంక—[illegible]

(అందరు [illegible]తురు.)

4



వి మ ల

ద్వితీయాంకము—ప్రథమరంగము.



బ్రాహ్మణగృహము.

(విమల, గోపాలుడు ప్రవేశము)

విమ—నాయనా!

గీ. కాల్యకృత్యంబులెల్లను ♦ గడపివేగ
భోజనముజేసి బడికినై ♦ బోయి శ్రద్ధ
విద్యను గ్రహించు బుద్ధిని ♦ వీడినేడు
రిత్తగ దిరుగనెంచుట ♦ యుత్తమంబె.

చక్కగచదువుకొని జ్ఞానముసంపాదించి కీర్తిని దేవలయునుగాని, యిట్టిమెలి కూడునా తండ్రీ?

గోపా—చదువుకోవడము ఇష్టములేక యనుకొనుచున్నావా? నిన్నటిరోజున మానాన్నగారు రానికారణముననే నొంటిరిగాబోయి భయముజెందితిని. ఆదారియు బాగుగా లేదు. మాపంతులుగారు, దారిజూచుకొని జాగ్రత్తగా వెళ్ళుమని చెప్పుచుందురు. అమ్మా! మానాన్నగారు వచ్చినగాని నేను బడికిపోజాలను.

విమ—నాయనా! అట్లనెదవేల? యింతటిలో మీనాన్నగారు రారు. అంతవరకు బడి మానవలసినదేనా?

గోపా—మరియెవరినైనా తోడుబంపుము.

విమ—దారిలో మీయన్న గోపాలుడు ఉన్నాడు. మనకతడే తోడు. పోయిరా.

గోపా—పోనీ! యిప్పుడు పంపరాదు.

విమ—నాయనా! పొలములో యున్నాడు. నీకు భయమగు చోట ,,అన్నా! వేణుగోపాలా" యనిపిలువుము. నీకు తోడగును.

గోపా—అమ్మా! ఎందులకన్నున్నాడు. యింతవరకు నాతో జెప్పలేదు.

విమ—తండ్రీ! మనగోవుల గాయుచున్నాడు. మీనాన్నగా రున్నారని జెప్పలేదు.

గోపా—పిలచిన విధిగావచ్చునా? అట్లయిన పోయెదను.(లోని కేగి పుస్తకములతో ప్రవేశించి) అమ్మా! పోయి వచ్చెదను.

విమ—మంచిది నాయనా! (తనలో) నిన్ను వేణుగోపాలుడు గాచుగాక!

గోపా—(నిష్క్రమించును)

విమ—(చేతులుజోడించి గోపాలునిదలంచి)

ఉ. నాయనచిన్నవాడు, సుగుణాత్ముడు, దక్షతలేనివాడు, నా
యాయన పొట్టకై జనియె నాయన! యెవ్వరుతోడులేరు, నీ
వీయెడ పుత్రుగాదలచి యేక్రియ నేలెదువాడవో, జగ
న్నాయక,నాదుముద్దు సుతు నారకిజేర్చుము పాఠశాలకున్

మహాత్మా: సర్వము నీదియేభారము. (నిష్క్రమించును)

(దురాచారుడు, అనారోగ్యుడు, మృత్యుదేవత ప్రవేశము)

మృ—ఏమర్రో! మనపని వ్యర్థాగాదోస్తుంది. ఏదోవకసందు కల్పించుకొని ప్రవేశించాలిగాని పూర్తిగాపోటు దొరకనివ్వరు.

దురా—ఏమిచేయమమ్మా! నా కసలే తోచుటలేదు. ఆకుర్రి కుంకగాడు, తల్లిదండ్రికి [illegible] నవిష్ట.

అనా—అమ్మ వాడా! చెప్ప[illegible] గాదు. బడిలో సంతులు ఎంత జెప్పితే అంత. అంటులో[illegible], మా[illegible] భగవంతుడు రోజూ కాపు. వాడినిజూచి [illegible] బుద్ధి గాదున్నది.

మృ—సరి, సరి. యిదియూ[illegible] నిరుత్సాహ పడవద్దు. [illegible] పోకకపోదు. యేదోవకసందు. [illegible] దొక్క నపిమ్మట మొగము గడగి చా[illegible]. మీరాయిద్దరు పోడు. పిమ్మట నాసామ్మ.

అనా—యెప్పుడు ఇలాగుచేయ[illegible]

మృ—మీరుమాత్రి [illegible] యిప్పుడు యీదారినే బడిలోకి వస్తూయున్నాడు. [illegible]

(నిష్క్రమించును.)



ద్వితీయాంకము—ద్వితీయరంగము.

నిరామయము—ధామము విపేలగా

మహావిష్ణు ... ప్రత్యక్షము.

విష్ణు—పిపీలికాది బ్రహ్మపర్యంతసంసారకోటిజీవు, లస్మదీయహృద యాకర్షింప రంగస్థలంబున, నాటకపాత్రలు వహించి ప్రదర్శించుచున్నారు. మదీయప్రియతమ సాంఘికులకు సూత్రధారుఁడనై, వివిధ విచిత్రాలంకారసంశోభాయ మానమునై ప్రకృతిమహానాటకయవనికాది పరికరంబుల నిర్మించి, నిరు యోగంబుల స్వాపయో గంబులుగను, స్వాపయోగంబుల ననుయోగంబులు గను, పాత్రములు కదలుటకు వీలుగాసేయక, వారి వారి సామర్థ్యము దెలుసుకొనుటకుగా నంతర్నాటక మాడించుచు, యంతటి సాహసమువీయ యత్నించు చుందును. దుర్నిరంగులు జేసినను, తాముగన్న బిడ్డల సర్వాపరాధములను సహించు తల్లిదండ్రులగతి, వారెన్ని గావించినను, నేను గాంచుట విధియేగదా? సృష్టిలో చిత్రము యీ విమలాదేవి నన్ను పూజించుచు, తనభర్తక్షేమములను గోరుచున్న మహాపతివ్రత. యిట్టి సుగుణవతిని సృష్టిలో గాంచరాము. యీమెకు నాయం దుగలభక్తివాత్సల్యమున, నత కుమారునిగూడ నావేర

ను పిలచుచున్నది. యిప్పుడా సుగుణరాసి ఘోరము నాయందిడి, బడికనుపు చున్నది. నాఁడు బయలు దేరి వచ్చుచున్నాఁడు. యామె యుద్దేశ్యము ననుసరించి గోపాలుడనై వానికి దోడయ్యెదను (సవ్వి) నాకిదిసహా జగుణమేకదా! (ఘాంమనిపేలును. అంతర్ధానమగును. గోవులగాయుచు, పుంతదరిని వేణుగోపాలుఁడు ప్రచ్ఛన్నముగా యుండును.)

(పుస్తకములు చేతబట్టుకొని గోపాలుఁడు ప్రవేశము.)

గోపా—పాఠములు సరిగానే వచ్చినవి. లెఖలుసహితము నిర్ధిష్టముగా వ్రాయగలను. యిందలి పౌరపాటేమియు రాదు (ధ్వని వినిపించును అంతట గోపాలుఁడు బెదరి) అయ్యో యిదియేమి! యింతధ్వని, భయమగుచున్నది. యిక్కడ నాకెవ్వరు. అన్నట్లు భయమగుచోట మా యన్నను బిలువమనిగదా! తల్లిగారు నుడివిరి. అన్నను బిలిచెదను. (బిగ్గరగా)

క. అన్నా రావా నీవిట నున్నాడవటంచు తల్లి ♦ యొగిదెల్పెను, నన్ మన్నను శేయుము, భయమగు చున్నది, బడివేళమించు ♦ చున్నది గంటే.

వేణు—(తొందరగా ప్రవేశించి చేయిబట్టుకొని)

గీ. వచ్చినాడను తమ్ముఁడా ♦ వలదుభయము గాలిమహిమంబుచే చెట్లు ♦ కదలుచుండు

పిల్లలను జూచి పక్షులు ♦ పిలచుచుండు
నెరుగనట్టి మహోత్తర ♦ మేమియుండు.

తమ్ముఁడా మనసుచరించునప్పుడు సర్వము భయముగానే దోచు నంతియేగాని, యెక్కడజూచినను ప్రాణపూరిత నిర్మిత ప్రపంచమేగదా! నాయనా భయముతీరినదా?

గోపా—(కౌగలించుకొని) అన్నా! భయముదీరినది (మొగము బాగుగా జూచి) నాభయమున కేమిగాని.

వేణు—తమ్ముఁడా! యేమిటాసందేహము? చెప్పుము భయము లేదు.

గోపా—అన్నా!

ఉ. ఎన్నడుగానరావు, గృహ ♦ మేటికి జేరవు, తల్లి నిన్ను యే మన్నది నాన్నగారు, విసు ♦ గందెనె, యెల్లరులేమిజేసితో యన్న; కతంబదేమి, విన♦యంబుగ నుండగరాదొ, దెల్పి నా కున్నతబాపి, వేగమది♦కిఁ హితమున్ కదుగూర్పు(బ్రెము) క్కెదన్.

వేణు—(నవ్వుచూ) తమ్ముఁడా! యిదియా నీసందేహము! విను, నేను మనయింటికి వచ్చుచు,పోవుచు నే యుందును. నేను రాత్రి యింటికి రాబోవుసరికి, నీవు నిద్రింతువు. నీవు లేచునరికి నేను ప్రాలముకు పోవుచున్నాను. గాని నన్నె వ్వారెరుంగరు. నేనందరను జూచుచు నేయుందును. సర్వ కార్యములు నెరవేర్పుటచేత నాకు స్థిమితము గానరాదు. స్థిమితములేదని యేపనియుమానను. యింతవరకు నీకు నాకు సమావేశములేదు. యిక మనకు స్నేహమే. నీ

నన్ను చాలమంచివాడనని. యిక నిన్ను విడువను. భయ
మువలదువిచారమువలదు.

గోపా—'సంతోషము'! అన్నా! పట్టిదినము యిక్కడనే యుండెదవా?

వేణు—తమ్ముడా! యిక్క డేమిటి? యింతంతటా నేనే యుండెదను. నీవు జడువనక్కరలేదు. నీకేమైన తినుటకు కావలయునా?

గోపా—అన్నా! నాకేమియువలదు. గాని పుస్తకములు, పలక, కాగితములు, కలము మాత్రము గావలయును. చిల్లర తిండివల్ల లాభమేమిటి? అనారోగ్యము, అజీర్తియు బయలుదేరి వ్యాధిగ్రస్తులై మృత్యువునోట జిక్కుపడుదురు. అన్నా! మాకు నిత్యము అవి లభించునా! అదిగాక,

క. చిల్లరపరుసులు దినుటను
నల్లరిపిల్లలను జూచు • వాదిగవిడ్చి
నొల్లక యుండుట వడ్డుల
తల్లియు, దండ్రియు, నిష్ట • దలచుచునన్నా.

వేణు—(తనలో ఆహా! ఎట్టి విద్య. సూక్ష్మబుద్ధులనట్టుల, పసి బాలుడైనను, యింతసంత వివేకము గలవాడుట, తల్లిదండ్రుల పుణ్యవిశేషము అగును, సుజ్ఞానమైన దాంపత్యానందము, అజ్ఞానమే సంతుల గాంచునా? (ప్రకాశముగా) అప్పుడు నాకు రాని? యల్లరిలేక చక్కగా విద్య నేర్చుకొనుటకై చదివెదను. ఐనచో ఏమి చదువుదువో చూతుము

గోపా—అన్నా! మరచితిని. బడివేళమించుచున్నది పంతులు గారు నన్ను దూషించెదరు యిక నీవు నిలచెదవా?

వేణు—తమ్ముడా! యింకా దగ్గరగావచ్చెదను. పంతులుగా రేమీయనరులే! (కొంతనడచి) నీవు మరల వచ్చువరకిచ్చటనే యుండెదను. పోయిరా.

గోపా—అన్నా! యికనేపోయివచ్చెదను. (నిష్క్రమించును)

వేణు—బలే! యీ నాటకసృష్టికి ముఖ్యపాత్రప్రశంసనీయుడే గాకున్న మొగ్గలోసువాసనా?


(నిష్క్రమించును)





విమల

తృతీయాంకము—ప్రథమరంగము.



బడిచావడి—(రామవర్మ ప్రవేశము.)

రామ—అబ్బబ్బా, యెంతకష్ట మెంతకష్టము.

గీ. జీతములు చాలవన, యిచ్చు • దాతలేదు
హింసబెట్టక విద్య గ్ర • హించుడనిన
బాల్యచపలత పిల్లల • బాసిపోదు
ఇట్టితరి యొజ్జవృత్తి జీ • వించవశమె.

యింత ప్రొద్దెక్కినది. యింతవరకొక్కడూ రాలేదు. యీ వేళనుంచి వస్తారు. వచ్చినదిమొదలు బహిఃప్రదేశమునకని గూడప్రదేశమునకని విసిగించి, విసిగించి, పలాయనమగుదురు. ఒక్కటి మాత్రములేదు నారి వారి తల్లిదండ్రులు పొలములో పనియున్నప్పుడు మానిపించి తీరికయైనప్పుడు బడికిజూపించు పడికట్టు మాత్రము నా బడికిలేదు. అందుచేతనే, యేలాగున ఆటలాడినా, అక్షరములతో నున్నారు. లేకుంటేనా, నాగటిసాలులలో కొన్ని, పరంగలలోకొన్ని యక్షరములును భద్రపరచకపోయిరా. అందుకే నరసింహారావుగారు, సీరనారాయణ, వెంకటాద్రిగార్లు నాయందపారకరుణతో దయ

జూపు చుందురు అట్లు గాకున్న యీ కార్యము
గట్టెక్కించి అల్లుడుగారి కుల్లాసంబుగలుగ జేయగలనా?
వెర్రిమాట వారికటాక్షమే కటాక్షము. (పిల్లలచప్పుడు
విని) అదుగో, వచ్చుచున్నారు. యిక భద్రపడవల
యును (రికార్డుసర్దుకొనును) ఉన్నానన్న మాటయేగాని,
అల్లుడేమి పేచీపెట్టునోయని మాత్రమున్నది అదిగాక.

క. బడిపిల్లల వారించుట
పుడమిని యల్లురను తృప్తి ♦ బొందించుటయుఁ
కను కష్టము లీరెండును
బడియెను నానెత్తి నెంత ♦ భారముదలఁపఁ.

భగవంతుని కృపయెట్లున్నదో యట్లుగాక మానదు.

(బడిపిల్లలు ప్రవేశము.)

రామ—ఏమిరా యింత యాలశ్యమైనది.
పిల్ల—త్వరగానే వచ్చుచున్నామండి.
రామ—సరే నిలువబడి దైవప్రార్థన చేయండి.

పి ల్ల లు.

మ త్త కో కి ల

శ్రీరమారమణీ మనోహర ♦ శ్రీయనంతశుభాకరా
సారసాక్ష వినీలగాత్ర వి ♦ శాల వక్షకృపాకరా
నేరమెంచక మమ్ము గావుము ♦ నీవెదిక్కు పరాత్పరా
భారమంచు దలంచబోకుము ♦ భక్తవత్సల శ్రీకరా

(శ్రీవేణుగోపాలమూర్తికిజే)

రామ——సరే కూర్చోండి. పుస్తకములను విప్పి కొత్తపాఠము
లను వేగముగా చదువండి.

(పుస్తకములువిప్పి చదువుదురు.)

రంగ—శ్రీగురుభ్యోనమః

సీ. ప్రభువులందునభక్తి • పెద్దలందు వినమ్ర
తయు, బీదవారిపై • దయ జెలంగి
మంచి చెడ్డలన్నె • నెంచి వర్తించుచు
శాశ్వతపదవినే • చర్చజేసి
నిస్తులమాకీర్తి • నిర్ణాపనముజేయ
మనమునుబుత్తెంచి • వినయమొప్ప
సర్వప్రాణములను • సమముగా దిలకించి
యాపరాత్పరునియం • దధికభక్తి

గీ. బరపి యలరారు వాడెపో • పరముడనగ
భూస్థలంబున పెరదారి • బోయెనేని
శాంతమును బూని యోచించ • జాలడేని
సర్వమునకును బాడౌట • సహజమయ్యె

రామ—బాగాడున్నది. ఏది సుందరం-జలచర.

సుంద—

క. జలచరములకును, వనచర
ములకును ప్రాణంబొకండె • మోక్షముదలపన్
సలలితముగ నొక్కటి యగు
దలచిన, యిదిలేకయున్న • లక్ష్యముగలదే.

రామ—సర్వజంతువులకు ఏమిటి వకటి?
సుంద—ప్రాణమువక్కటేనండి. శరీరములు మాత్రము వేరు.
రామ—దీక్షితులు నీవు చెప్పు.
దీక్షితులు—

గీ. చెట్లకాహారములనిచ్చు ♦ శ్రీకరుండు
ప్రాకుజంతువులను బ్రోచు ♦ వరమనీషి
గమనము నరించు పక్షుల ♦ గాచు వేల్పు
శ్రీపరాత్పరు డగువాని ♦ చేరికొలతు,

తిరుప—పక్షులెప్పుడు మనుష్యుల కెట్టిహానియు కలుగజేయక శ్రవణానందమగు గానము చేయుచునుండును గాన వాటి నెన్నడు చంపయత్నము చేయరాదు. మృగములు, మనుష్యులు.

ఖుస్రూ—దేఖో సర్కార్ మకానీవాడు, మర్కటంవాడు సమానం చెప్పవాలా.

రామ—అవగా, జ్ఞానమున, పనులలో కూడా యించుమించు సమానమే. రూపము, యింకాకొన్ని భేదములు.

తిరుప—మృగములు, పక్షులు, మనుష్యులకన్న వేయిరెట్లధిక ముగ నారోగ్యముగా యుందును.

రామ—ఆరోగ్యముగా యెట్లుండవలయును ‹‹గోపాలా››

గోపా—

గీ. తాము నివశించు గృహముల ♦ దరినిపెంట
కృళ్ళునట్టి పదార్థముల్ ♦ కూర్చరాదు

నిర్మలంబగు కరువలి • నేసతంబు
బీల్చుచుండగవలయు సం • ప్రీతితోడ.

అట్లుండినవానికి మృత్యువు చేరవెరచును.

రామ—ఆరోగ్యముగాయుండిన ఏమిరావు ,,తిరుపతిరాజు"

తిరుప—

క. ఆరోగ్యముగా నుండిన
నేరోగములు గలుగ • నేరవు ధనికుల్
దారిద్ర్యాత్మకులగుమన
వారులకెల్లరకునిదియె • పరమహితంబౌ.

రామ—అట్లనారోగ్యముగా యుండుటచేత నష్టమేమిటి ,,గోపాలా"

గోపా—దానిమీదుగా, దుర్వాయువు, గాజుమశికములు వెడలి ఆహారపదార్థములు జేరచును.

రామ—ఆహారముచెడి, ఏదిముందుచేయును ,,ఖుసూ్రి"

ఖుసూ్రి—ఎర్రివాడు చెడిపోయి మణ సేవాడ్కి పాలా అపాయం శేస్తాది.

రామ—ఏమిచేయును? దుర్వాయువువల్ల ,,గోపాలా"

గోపా—ఆహారపదార్థముచెడి, అందుప్రాణవాయువు నశించును. ఆయేవ్యాపదార్థములు భుజించుటచేత, పెక్కుగతుల రోగము జనించును.

ఖుసూ్రి—అందుక్కుబాగా గాలివాడు మంచిదీకావాల. మన యింట్లో మంచీమంచీ, పెద్దాపెద్దా కిట్కీలు ఉండావల

,,ఖానా"వాడ్క పాత్రకి మూతాలు తగిల్పించవాలా.

రామ—బాలకులారా! మనకన్న పక్షులు, మృగములు వేయిరె ట్లధికమంటిరే యెందుచేత? గోపాలా!

అనంతు—వాట్లకు సంకల్పమాత్రమునసే, మూత్రపురీషాది కర్మలనుండి విముక్తులగును. మంచిగాలిలో సంచరించును.

రామ—బాలకులారా! వింటిరా? గోపాలుని వచనములు మీారందరు వినతగిన యంశమేయిది. సర్వరోగము లందునే యున్నవని ,, సుశృతాచార్యులు నుడివెను" ముందుగా వాట్లవిరోధమువలన గలుగు రోగములలో అజీర్తి. అజీర్తి యేమిచేయును.

గోపా—,,అజీర్ణం భోజనవిషం" అని యున్నదండి

రామ—అట్టిఅజీర్తిని బోదోలుటకు సాదనమేమిటి ,,సుందరం"

సుందరం—కాలకృత్యంబులెల్లను, సంకల్పమాత్రమున దీర్చుకొనుటయె.

రామ—యింకా యేమిచేయవలయును ,,గోపాల"

గోపా—క. యుక్తముగా భుజియించియు
శక్తికొలదిమంచికృతిని • సలుపగవలయున్
ముక్తికొరకు శ్రీహరినే
రక్తిగ ద్యానించెనేని • రావఘుచయముల్.

రామ—బాలకులారా! ,,భుక్తాశతపదంగశ్చే, ద్యామిపార్శ్మేన సంవిశేత్" అని ,,శుశ్రుతము" గనుక భోజనమైన

పిమ్మట కొంచెము నవువవలయును.

ఖాసూ__సర్కార్ అమారా కాకాన్నాద జాయాతో అక్కా బమ్మరవారు, మాంకు నాస్తాసేయమని, పత్తానిసాన్కి వేశి. ఉప్పర్మే నాస్తావాడ్కి బయటాపుకేశి, పెడ్డాము కల్ కూరావేశి, దాన్కి యెరాగ్నిమక్కల్ పసడీ వేశి, మీదసుక్కావాడ్కి తగిలీపించిన, దాన్కినాస్తా చేశినావు; దోనోనాస్తాకి, ఖానావాడ్కివేశి, బచ్చా దున్నపోతూతల్లీ పెర్గువేశి, వాడ్కినాస్తాశేశి, అమేరా స్తా జాయాతే (కడుపుపట్టుకొని) అరేఅల్లా! అల్లా! కప్పు వాడ్కి, పానమువాడ్కి యెంతమోహం, ఉదరములో లడాయికి, బడాయించిన, పానంకి, అపాయం శేశింది. అంత కాల్కి బుద్ధిశెప్పి, అబడా జాయాతే, అవీ సర్కార్ చల్ జాయాతే, యెప్పు, ఉప్పర్ మే నస్తాశేతు రాదు. (అందరు నవ్వుదురు)

రామ__సరే వీడిమాటలెప్పుడు యింతే. యిప్పుడు క్రొత్తయే మిటే. యీనాటికి పాఠములుగట్టండి. "లెఖలు" 25 లో 25 తీసివేస్తే యెరవై అయిదు యెట్లుండునో చేసుకురండి. ముప్పదిగజములబట్టను రోజుకు గజంచొప్పున చించిన ఎంతకాలముబట్టునో వ్రాసుకురండి. వ్రాసుకొన్నారా!

అందరు__వ్రాసుకున్నామండి.

రామ__యింకనొకటి వ్రాసుకోండి. ఒకగృహస్తుడు స్నానము జేసుకొని, కొన్నిపువ్వులనుగైకొని, గుడివద్దకుపోయి

తోలుత నందిమీాద నొకపుష్పమునుంచి, లోనికిజని, తన వద్దనున్న పుష్పములలో సగము దేవునిపూజించి, బయటకువచ్చి మరల నందిమీాద నొక పుష్పమునుంచి, యీా రీతిగానే 2వ గుడిలోనికి, 3వ గుడిలోనికి పోయి పూజించి బయటకువచ్చి నందిమీాద పుష్పమెట్టుసరికి అతని చేతిలో నేమియులేవు. మొదట పట్టుకువెళ్ళిన పుష్పములెన్నో? వ్రాసుకురండి. రేపుమధ్యాన్నమునుంచి బడిశలవు. ఉదయాన్న యివన్ని చేసి చూపండి.

కుసూ— రేపు శలవుపమిటండీ?

రామ—ఎల్లుండి మాఅమ్మాయికి పునస్సంధానము మీావారు మీాకేదేని యిచ్చిన పట్టుకురండి. యికలేచి వెళ్ళండి.

సుం—అవునండి. నిన్నయేదో మానాన్న పట్టుకువెళ్లమని చెప్పాడండి.

రంగ—మానాన్న యేదో చెప్పబోయాడండి.

రామ—సరే మనపాప్తి.యిచ్చినది పట్టుకురండి.

(అందరునిష్క్రమింతురు)

రామ—క. మేకల గాయగవచ్చును
కాకుల నోరైనమూాయ ♦ గావచ్చును యీా
లోకలొంగి లేనికోతుల
మూకల గాయంగకష్ట ♦ మోపరమాత్మా.

(నిష్క్రమించును)

(కుంతదారి గోపాలుడువచ్చుచుండ వేణుగోపాలుడువచ్చి పట్టుకొని)

వేణు—తమ్ముడా వచ్చినావా?

గీ. చక్కగా పాఠ ♦ ములువప
రైటుగా లెఖ్ఖలన్నియు ♦ వ్రాసినావ
అయ్యవారలు నీమీద ♦ యాగ్రహంబు
బూనలేదుగ యలాస్య ♦ మునను తండ్రి.

గోపా—అన్నా!

చ. అరయగలెఖ్ఖలందుపఠ♦నంబునయందున,వ్రాతయందునన్
పొరబడబోను,పోయినను♦పూజ్యులుమాదగుయయ్యవారువన్
చురచురజూడబోరు ప ♦ సిసూనుడనౌటనొ, లేక చాలపే
దరినని యో తలంచియు యు♦ దారగుణంబునజూచు నగ్రజా!

వేణు—తమ్ముడా! నీవుబీదవాడవా? ఎంతవెర్రితనము,నీయంత సంపన్నుడు, నీయంతసుజ్ఞానియు, నీభూమండలంబున గలడా?

గోపా—అన్నా! బీదతనము గాకేమున్నది.

సీ. చినిగిపోయినవస్త్ర ♦ చిహ్నంబులేగాని
విమలవతాకట్టు పు ♦ ట్టములులేవు
యీసడించుఫకీరు ♦ పూసలేకానిమే
లౌడవులుచెన్నార ♦ మెడనులేవు
ఆకలిపోవగా ♦ నంబలియో గంజి
యన్నమేగాని యు ♦ ష్టాన్నమేది

కట్టుడాకులయందు • గుడుచుటయేగాని
పరమోత్తమంబైన • పాత్రిలేవి
గీ. పరులధనమున జీవించు • బ్రతుకుగాక
తృణము స్వార్జితమనునది • మెసగబోదు
పేదతనమంత చింతయిం • కేదిలేదు
గావునను, బీదవారము • గామెయనుజ.

వేణు—(తనలో) పాపమీతని బీదవాక్యములు, కడుపుగలంచు చున్నవి. యింకను నేను, అన్ననియే సంబోధించు చున్నాడు. యీతనికి ముందురాబోవు యున్నతం బెరుగునా? యిప్పటికిట్లు బంపవలయును. (ప్రకాశముగా) తమ్ముడా! దేమునిదయగలిగిన అఖండసంపద గలుగగూడదు. నేటికి వేళ యతిక్రమించినది. గృహమున కరుగుము.

గోపా—అయ్యో! వెర్రిమాట. సిరియా? అబ్బే. శిలావిగ్రహమునకు, మృదుశయ్యమెందుకు? దరిద్రునకు, సంపదట్లే, సరేదానికేమి? జన్మాంతరఖర్మకు కర్తలుందురా? అన్నా! యికనేను బోయివత్తును. నీవుగోవులకడ కరుగుము.

వేణు—అవునట్లనే తమ్ముడా! జాగ్రత్తగాబొమ్ము.
గోపా—యికభయములేదు. (నిష్క్రమించును)

(వేణుగోపాలుడు నిష్క్రమించును)

తృతీయాంకము—ద్వితీయరంగము

(బ్రాహ్మణగృహము.)

(విమల దీనవదనయై ప్రవేశము.)

విమల—

ఉ. ఇంతకు రాడ లేదు, సుతు • డేక్రియ చేరెనొ పాఠశాలకా
పంతులుగారు, బాలకుల • బంపెనొ తోషుగ, లేదొ పుత్రకుం
డెంతభయంబు నొందునొకొ • యేటికిబంపితి నయ్యయోమదిన్
జింతయడంగదాసుతుడు • చేరకనుంగవదోచు నంతకున్.

ఓపరాత్పరా! వేణుగోపాలదేవ! సర్వప్రాణరక్షకుడవు. సర్వజీవ సమానుడవు. సర్వేశ్వరుండవు, సర్వమయుడవు, సర్వ స్వతంత్రుడవు, సర్వప్రాణదాతవగు మహాత్మా! నాబా లుడు బడినుండింకను రాలేదు. నానాథుని బంపుద మన్నను, యూరలేరు. దేవా! నాతనయుని కరుణించి, సుఖముగా గృహముజేర్చుము (చప్పుడువిని చూచి సం తోషముతో) అదుగో! నాముద్దులయ్య వచ్చుచు న్నాడు. (ఎత్తుకొని ముద్దాడును.)

గోపా—అమ్మా! నాన్నగారు యింకనురాలేదా? (మోము జూచి) నీమోమంత చిన్నబోయివున్నదేమి? వేగముగా దెల్పుము.

విమ—(నవ్వుచు) భయము, భయమనుచుబోయి యెట్లుబడి జేంతివోయనియు, మరలయింటి కెట్లువత్తువోయనియు కొండంత విచారమున నుంటిని.

గోపా—అమ్మా! నీకంతవిచార మెందులకు? "భయమునకు పోట మిాయమ్మను బిలుచుమంటివిగదా?" అట్లనే బిలిచితిని.

విమ—(నవ్వుచూ) తండ్రీ! అట్లు బిలచిన వచ్చెనా?

గోపా—అమ్మా!

గీ. వచ్చితను ముద్దుగొని నీకు ♦ వలయునట్టి
భక్ష్యములు గోరుమిచ్చెద ♦ బాలకుండ
యనిన, పుస్తకములు గోరె ♦ తంతెగాని
భోజ్యములు కోరకుంటిని ♦ పుణ్యచరిత.

అమ్మా! దాని కతనుచాల సంతసించి, అవును, నాయనా? విద్యనేర్చుకొని మంచివాడవుగమ్మని, నన్ను బడిపనకంపి, మన యావులకడ కరిగెను. మరల వచ్చునప్పుడప్పునే యుండి, నా బడిక్షేమమడిగి, మన బీదస్థితికి చింతించి చాలధైర్యముజెప్పి, పోయినాను. అమ్మా అన్నయుండియు యింతవరకు గానరాని కతంబేమి?

విమ—(తనలో) ఆహా! యేమి నాయదృష్టము. నాయిష్టదైవ మీనాతనికి, తోడయ్యెగాబోలును? (ప్రకాశముగా) నాయనా! ఆతడెప్పుడు పొలములందే యుండి, తమెవ్వరికి గానరాకుండును. నీయందెక్కుడు ప్రేమచే నీ కట్లు సహాయమైనాడు. చాలమంచివాడు.

చ. సరసుడు సత్యభాషణుడు ♦ సారసలోచను డద్రిధీరుఁడున్
వరగుణదుత్యౌదార్యజన ♦ వంద్యుడు వీడను భక్తపోషకుం
డరయగ నంతవాఁడు భువి ♦ యందున గానగరాదు శ్రీరమా

వరమును భవస్సమానుడటు ♦ వచ్చెను పుత్రికనిన్ను జూడగన్

గోపా—అమ్మా! నీ వనుమాటలన్ని భగవంతునియందు వర్తించుచున్నవే!

విమ—(తనలో) యీతను బాలుడయ్యు నేను మర్మముగా బల్కిన పల్కులు గ్రహించినాడు. ఈ మర్మము జెప్పితినేని, మరలా దారిబట్టును (ప్రకాశముగా) నాయనా! దానికేమిగాని, బడిలోకిబోయి అయ్యవారికి పాఠములు చక్కగా వప్పజెప్పి, వారియనుమతి బడసి వస్తివా?

గోపా—అమ్మా!

క, జెప్పిన వాక్యములన్నియు
జెప్పితి జేసినవి మరల ♦ జేసితి నయవా
రొప్పిదముమీద వచ్చితి
తప్పితమొనరించలేదు ♦ తల్లి యెపుడున్.

విమ—అవును నాయన నీతోడివారి నెప్పుడేమనక, సర్వదా యారోగ్యవంతుడవై యుండువాడవు నీవల్ల తప్పు లుండునా?

గో—అమ్మా! నాకొకందులకు, కనువిచారముగా యున్నది.

విమ—ఎందులకు తండ్రీ! నీకంతవిచారము?

గోపా—

గీ. అయ్యవారింట యేదో కా ♦ ర్యంబటంచు
జెప్పగా, బాలకులు, వారి ♦ చేతనైన

వస్తుసామగ్రిగొని యిచ్చు ♦ వరుస జూచి
సిగ్గుపడినాడ నాకేదొ ♦ జెప్పవమ్మ.

విమ—నాయనా! మనము కడుబీద వారమని యయ్యవారు మాత్రమెరుంగరా? మనమేమి యివ్వగలము? మీనాన్నగారైననూ యింటికిరాలేదు. లేకుంటే యేదో వకటి యివ్వగల్గుదుము.

గోపా—అమ్మా! వారేమియు ననలేదుగాని, యిచ్చుటధర్మము నెదవా కాదా?

విమ—అయ్యో! ధర్మముగాకేమి? అయిన మీయన్ననడుగ లేకపోతివా?

గోపా—(ఆతురతతో) అమ్మా! మరచితిని. నాకేమికావలయు నన్న, యిచ్చెదనని వాగ్దానముచేసినాడు. మాయన్న దగ్గరకేగెదను. (పోబోవును)

విమ—(పట్టుకొని) తండ్రీ! అన్నముదినిపొమ్ము.

గోపా—అన్నమునకు మరలవచ్చెదనులే?


విమ—అటుగాదు. యిప్పటికే చాలప్రొద్దెక్కినది. (ఎత్తుకొని లోనికిపోవును)

గోపా—(చేయిదుడుచుకొనుచు) భోజనముకై యింతయాలస్య మైనది. వేగరముగాబోయి, యాపనిజూచుకొని మా తల్లిగారు, తీరికగా యుండునప్పటికివచ్చెదను. (నిష్క్రమించును.



వి ఫ ల

చతుర్థాంకము—ప్రథమరంగము.



బ్రాహ్మణ గృహము
రామవర్మ విసుగుగా ప్రవేశము.

రామ—(తలబట్టుకొని) అబ్బా! తలపడిపోవుచున్నది. యింకా ఒకపనికాలేదు ,,కార్యముకొంచము. కంపరంజాస్తి" యనునట్లు యెక్కడలేని చుట్టాలకు, యీ నాలుగుఘడియలు, నాయందు పూర్ణదయ. వచ్చినదినము యీనాడు తప్పిస్తే మధ్య మూడురోజు లయినది వచ్చి. నాకు చాలదగ్గరట మాతోడల్లుడు భావగారి, పినమామగారి వదినగారికి, ఏలవిడచిన మేనమామ కూతురకు మామగారు, ఆయన, కొడుకులు, కోడండ్లు, మొత్తం పాతికమందికి తక్కువలేరు, అందులో యెవరిపనిపాటలు జూచినా రెండుతెగలవారు వచ్చినాయివారే. కవుర్లకు, కాకర్లపూడివారి తాతలు. మాకు లేనందుకు, తలవక సహాయ్యం జేసినందుకు, అవిభద్రపరచు కొనేవారేరీ? యిక మాయావిడ, ఆవకాయకుండలోబడ్డ వెల్లుల్లిరేఖ లాగున యేమైనదో? పుట్టింటివారి పుస్తెలలోబడికాన రాదు. యిప్పుడు, మాకు పిల్లలైన, మాబడిపిల్లలైన వారేకదా?

పిల్లలు—అయ్యగారు! మేము యేమిపనులు చేయవలెనండి?

రామ—నాయనలారా! వచ్చినారా! ఆపడిమీద పుష్పకరండము, పెండలం, ఆకులు, గిన్నెలువగైరాలు ఆగదిలో పెట్టండి. అదుగో! ఆగోపాలుడు దెచ్చిన పెరుగు మూకుడు పాత్రలో బోసి, నీళ్ళుబోసికలిపి, రెండు నిమ్మకాయలు కోసి వేయండి. లేకుంటే చాలదు.

పిల్లలు—(అన్నియింట్లో వేస్తురు.)

దీక్షితులు—(పెరుగుకుండదీసి, మరివక పెద్దపాత్రలో బోయును మరల నిండును, జూచి) అయ్యో! మరచిపోయినా నాఏంటి (మరలవంచును, మరలనిండును)

ఖుసూ్రి—ఏమ్టి అయ్యా! అస్తమానుదానితోటె ఉంటారు. చాలాడున్నది.

దీక్షి—(ఆశ్చర్యముతో) ఖాను! యిదేమిటోయి? యీకుండ చిత్రము యిప్పటికె రెండుసారులైనది. మరలయెత్తాస్తితే.

ఖుసూ్రి—మరలపోయండి.

దీక్షి—(పోయును) (మరల పూర్తియగును) యిదిగోనోయి యిదీతంతు.

ఖుసూ్రి—ఏదియయ్యా, (అని పుచ్చుకొని తానుబోయును, మరల పూర్తియగును కనుపుబ్బనవ్వి) అరే దీక్షి-తేమంటోచేశినావు. నాకు నమకంలేదు. (మరలమరలవంచును కుండక్రిందబెట్టి, గుండెలు కొట్టుకొనుచు పరుగిడి పంతులుగారిని జూచి) సర్కార్ యిదార్క్.

రామ—ఏమిరా యది?

దీక్షితులు—

గీ. తమరుయోచించి చూడుడి ♦ ద్దానిచర్య
భాండమహిమము, లేక, గో ♦ పాలుపరిజ్ఞా
తరుగదాయెను, నెన్ని వి ♦ దాలదీయ
పెరుగు, చిత్రమదేమొకో ♦ యెరుగరాదు.

ఖుస్రూ—పశువువాడ్కి, కసువు పెట్టిపెట్టి, దాన్కి దీన్కి దీన్కి దాన్కి లాగాయతె, వాడ్కికాయు, పీకులాయతె, అంత గడబిడలేక, వట్టికుండా వాడే, బడాబడా, పెర్గుయిస్తా ఉండావు దేఖో సలాంమీద సలామియా.

రామ—బాలకులారా? మజ్జిగ చాలదనుకున్నాము పెరుగే యుపయోగము చేయుదము. వచ్చినవాళ్ళ యదృష్టము. కార్యము కానియ్యండి. దీనిసంగతి యోచింతముగాని మీరు రేపటి రోజున రండి.

పిల్లలు—సరేనండి! (అందరు నిష్క్రమింతురు)

చతుర్థాంకము—ద్వితీయరంగము.

(విద్యాధరుడు—అరుగుమీద కూర్చుని కుమారునిచేరదీసి)

విద్యా—నాయనా! యిటురా (చేరదీసుకుని)

ఉ. దగ్గరనేను లేనను కతంబున ♦ యెంతభయంబు జెందినా
వగ్గనెంచినావో, మది♦నెంత కలంతను బొంది యాత్మలో
బెగ్గిలి నాడవో, యకట ♦ ప్రేమ తనూభవ యేమిశేతు నీ
యగ్గలపాటిబెట్టి మన ♦ కాపరమాత్మునకు పుత్రరత్నమా.

గోపా—నాన్నగారు! భయమేమిటి? మాయన్న గోపాలుడు న్నాడుగాడా? అతడు నాకు తోడుగలుగును.

విద్యా—మనకతడేయాధారుడు. యితరమేమున్నది? నాయనా! మీయయ్యవారు బాగుగా విద్య నేర్పుచుందురా?

గోపా—తండ్రీ! నిన్న మాయయ్యవారి కుమార్తెకు పునస్సంధానకార్యము జరిగినది

విద్యా—నామాట యేమైన వచ్చినదా?

గోపా—మీ నాన్నగారున్నారా? యని యడిగినారు. లేరు యేదో గ్రామము వెళ్ళినారని జెప్పి మాయన్న నడిగి పెరుగు సప్లయిచేసితిని.

విద్యా—నిన్ను తెమ్మనిరా యేమి?

గోపా—లేదు. నా సహాధ్యాయులు తలవక సహాయ్యము చేయుచుండ యూరకోనకట్లు చేసితిని.

విద్యా—ఏమన్నారు? తండ్రీ!

గోపా—నీవు తేవలయునా యని చాలసంతోషించినారు.

విద్యా—సరే మంచిపని జేసినావు. (అనిదువ్వును)

ఖుసూ్రి—(తొందరగా ప్రవేశించి) అరే గోపాలా! కొంపల్ మీంద కొంపల్ ములిగిపోయినై బే ,,నిన్ను అయ్యవారు మనంలో తీస్కురమ్మన్నారు" జల్దీ.

విద్యా—ఏమి? నాయనా! యెందులకు?

ఖుసూ్రి—ఏంటో నాకు తెల్వాదు.

విమ—ఏమి నేరము చేసినాడు? నాయనా!

ఖుసూ్రి—(నవ్వుచు) నేరంకాదు గీరంకాదు.

గోపా—మిత్రిమా! యెందులకు?

ఖుసూ్రి—ఏమో, జల్దీహాజరుం (నవ్వుచు) అరే ఎంతాపని చేసినావు.

గోపా—(తనలో) యెందుకైయుండును. (ప్రకాశముగా సరే! అట్లనే వచ్చెదను పద.

విమ—(జేరదీసుకొని) నాయనా!

ఉ. తప్పొకయింత నేనెరుగ•తల్లిరొ, చాల ప్రియంబునయ్యవా
రొప్పిదమందునే మసలు•చుంటినటంచు వచించినావునీ
కొప్పునె, యిట్టిదుండగము • లో శశిబాలక, ఏమిజేసితో
చెప్పుము, వారిపాదముల• చెంతకుబోయి క్షమింపవేడెదన్.

గోపా—అమ్మా? ఎందుకీ యుహాపోహంబులు? నేను నేరమొనరించి, మీమనంబుగలచెద ననుకొంటివా? అట్లెన్నటికి దలంపకుము.

విమ—మరెందులకీ కబురు?

గో—అదియే పోయి తెలిసికొందును.

విద్యా—నాయనా! నేనువచ్చెదను నడువుము.

(గోపాలుడు, విద్యాధరి, ఖుసూ్రికాన్ నిష్క్రమింతురు)

విమ—నామనసు నిలుచుటలేదు. నేనుకూడా ప్రచ్ఛన్నముగా బోయెద. (నిష్క్రమించును)



విమల

పంచమాంకము—ప్రథమరంగము.

(సావడిలో రామవర్మ, బసిపిల్లలు, యింకొకకొంతమందిపెద్దలు కూర్చొనియుందురు)

(అంతట విద్యాధరుడు, గోపాలుడు, ఖుసూఖాను వత్తురు)

రామ—(లేచి ఎదురేగి) అయ్యా! మహాత్ములు తమరువిచ్చేసితిరా? దయచేయండి. (అని కూర్చుండబెట్టును)

విద్యా—(రామవర్మచేయిబట్టుకొని) తండ్రీ!

ఉ. బాలుడు, జ్ఞానహీనుడతి • పామరుడేది యెఱుంగనట్టి వా
డాలసమానుడీత డప • రాధమదేమియొనర్చెనేని, క్షమిం
చాల, కృపాలవాల, దయ • చాలగనుంచుడి,యింతనుండి యే
గోలమొనర్చెనేని నితని • క్రూరపుశిక్ష విధింతునగ్రజా.

రామ—ఒప్పార్చుటేమిటి? శిక్షవిధించుటేమిటి? నాకర్థము కాలేదు.

విద్యా—వాడేమియో నేరముజేసెననియు, రమ్మని యాజ్ఞయైనది.

రామ—(నవ్వుచు) అయ్యా! అందులకుగాదు. నిన్నమాఅమ్మాయికి పునస్సంధానముగానించ, అందులకు తోచిన కొలది ప్రసాదించిరి. మీవాడుకూడా ముఖ్యముగా కావలసిన పెరుగుదెచ్చినాడు.

విద్యా—అదేమి వికటించలేదుకదా?

విమల—(తనలో) అదియే యిదియై యుండనోపు (చాటున నుండును)

రామ—వికటించలేదుకాని, విచిత్ర మొసగుచున్నది.

విద్యా—ఏమివిచిత్రమండీ?

రామ—

చ. తరుగదు మెన్నిసార్లు పెర ♦ దారికిమార్చిన యీాదధీఘటం
బరయఁగ యేమిచిత్రమొ, య♦దార్థముపూర్తిగ దోచుచుండనీ
తెరవు స్ఫురించదీవిధము ♦ దేల్పఁగ బిల్వఁగబంపినాడనే
వరసుతు దానికీవిటుల ♦ బల్కఁగనేటికి వట్టియార్తవై.

విమల—(చాటునుండి తనలో) ఆహా! దైవకృతమునకు, మేర లేదుగదా?

విద్యా—(నవ్వుచు) ఏది యిటుదెప్పించండి.

రామ—దీక్షితులు ఏది? ఆకుండనిటుల దీసుకొనిరా!

దీక్షి—(లోనికేగి, కుండదెచ్చి) అయ్యా! చూడండి (అని వేరొకదాంట్లోబోయును మరలపూర్తియగును)

విద్యా—(నివ్వెరపడిచూచును)

(అందరు ఆశ్చర్యము నభినయింతురు.)

ఖుసూ్రి—(నవ్వుచూ) అరే! అల్లా! (అనినేలబడును)

రామ— (ఆకుండబట్టుకొని, మరొకదాంట్లోబోయును మరల పూర్తియగును)

గోపా—(నవ్వుచూ) ఏమిది? చెపుమా?

విద్యా—(కుమారుని చేరదీసుకొని) నాయనా?

గీ. ఈపెరుగుకుండ నీకెట్టు • లేగుదెంచె
నాయనా, ఎవ్వరొసగిరి • నాకుదెల్పు
భయము పడబోకు • యూరనో, మార్గమందొ
మనగృహమునందొ పెద్దలో • బాలహితుఁడొ.

గోపా—మాయయ్యవారు కొసంగుటకై, యనుగ మాయన్న యిచ్చినాఁడు. నేనయ్యవారికిచ్చితిని. యింతకన్న యేమి యెరుంగను.

విద్యా—(ఆశ్చర్యముగా ఆలోచించును)

రామ—గోపాలా! నీయన్నను మాకుజూపెదవా?

గోపా—అయ్యా! దానసంశయమేమి? జూపెదను.

కుమారి—గోపాలా! నేనూవస్తాన్.

రామ—అందరూరావచ్చును.

(అందరు బయలుదేరిపోదురు)

పంచమాంకము—ద్వితీయరంగము.

(అడవి పుంతదారి)

(గోపాలుఁడు, రామవర్మ, విద్యాధరుఁడు, యింకనందరూవత్తురు)

రామ—గోపాలా! యేడీమెక్కడున్నాఁడు.

గోపా—అయ్యా! యిక్కడనేయుంటాఁడు.

రామ—నీకిచ్చినదెక్కడ.

గోపా—యిదిగో యీ టేకుచెట్టువద్దనే యిచ్చెను.

రామ—(పిల్లలనుజూచి) పిలండి.

(అందరుపిల్లలు కేకలువేయుదురు.)

వేణు—(రాము)

(అందరువెతకి మళ్ళీవచ్చి లేడనిచెప్పుదురు.)

రామ—గోపాలా! నీవుపిలువుము.

విద్యా—పిలువునాయనా!

విమ—నీవుబిలచినగాని రాము. బిగ్గరగాబిలువుము.

గోపా—(బిగ్గరగాబిలుచును)

ఉ. తల్లియు తండ్రియున్,గురువు ♦ ధర్మసదానుచరుల్ హితుల్ [బుధుల్

ఫెల్లుననిన్నుజూచుటకు ♦ వేడుకవచ్చిరి ముద్దులన్న నా
యుల్లము సంతసాంబునిధి నోలలనాడగవచ్చి వేగ యు
త్ఫుల్లసరోజనేత్రి యుగ♦ముఁ వికసింపగగాంచుమిత్రమా!

(వేణుగోపాలుడు రాడు)

(అందరు ఏడ్చి వట్టిదివట్టిదందురు)

గోపా—(అటుయిటుజూచి)

సీ. కడుభయంబునునుండు ♦ కాలంబునకువచ్చి
వెరపుదీర్చుటయొక్క ♦ వింతగాదు
కోరుకొన్నవియెల్ల ♦ గూర్చెదనని చెప్పి
లీలతోనిడుటొక్క ♦ లెక్కగాదు
కడుబీదతనమును ♦ నడిచివినసీయంత
వాడులేడనుటొక ♦ పాటిగాదు

అయ్యవారికొకింత ♦ నియ్యలేదని వేడ
దారిజూపుటయొక్క ♦ తీరుగాదు.

గీ. వచ్చుచున్నది బెడగొండ ♦ వలెనునాదు
జన్మకును చాలునన్నృతంబు ♦ సరగదాని
బాపుమీ యింతకన్నను ♦ కాపదేది
అన్నమానంబునకు సమ ♦ యంబుగాదు.

యీక్షణముననాకు ప్రసన్నుడవుగావలయును.

(ఢాంమని ప్రేలును)

(అందరికనులు మూతలుబడును చెవులువినిపించును)

వేణు—(అంతరవీధిని ప్రత్యక్షము.)

గోపా—(నమస్కరించి నిలచును.)

వేణు—గోపాలా! నేను మానవుడనుగాను. నన్నందరు భగవంతు డనెదరు. నీవు నావరంబున పూజ్యులగు, విమలా, విద్యాధరులకు జననమైతివి. నావాక్యంబు లసత్యంబులు గావు. నీమహిమ యొక్కింత వెల్లడియగుటకు యీదధి భాండమొసగితిని. అదియెవ్వరింటనుండునో, వారికి సర్వ సౌఖ్యములొదవును. మీయయ్యవారు కడుపుణ్యులే. ముందింక కొందరినిగాతును. నీవునీపురంబునకుబొమ్ము. యిప్పుడింతకన్న జెప్పవలసినదిలేదు.

గోపా—(చేతులుజోడించి) మహాత్మా! ధన్యోస్మి, ధన్యోస్మి.

(ఢాంమని ప్రేలును)

(వేణుగోపాలుడు అంతర్థానమగును)

(అందరికన్నులు తెరచును)

విద్యా—(బాలునిచేరదీసుకొనును)

విమ—(దగ్గరకువచ్చి) నాయనా! జడచినావా?

గోపా—అమ్మా! జడుచుటకు యిందుకొత్తయేమున్నది?

గీ. ఎల్లపుడు తోడునీడయై • యేలువాడు
దెలసి కోరినయవిప్రసా • దించువాడు
అన్నరీతిని బడికంపు • నాతడిపుడు
దైవమయ్యెను నేనెంత • ధన్యుడనొకో.

రామ—(బాలునిబిలచి) నాయనా! నేనునీకు విద్యగరపుటచే నెంతధన్యుడనైతిని. నీవుచిరంజీవివై లోకంబు లేలుగాక.

నర—(బాలునెత్తుకొని) నాయనా!

క. చిన్నప్పటినుండియు మా
కన్నహ్రాదయ చూరుహంబె • యొగివృద్ధియువర్ణ
గన్నాము దైవవచనము
విన్నారము నీదుకతన • విశ్వాధిపతీ.

శంక—(బాలునిబిలచి)

ఆ. నీవుజన్మమొంది • నీతల్లిదండ్రిల
ధన్యులుగనొనర్చ • తనరినావు
ఎంతవాడవయ్య • యిలలోననీసాటి
బాలకుండుగలడె • బాలకుండ.

వీర—ఆ. కడగితల్లిదండ్రి • కష్టముల్ దెగదీయు
సుతుడె సుతుడువాడె • గతులొసంగు
దుండగీడుకొడుకు • తండ్రికిగలిగిన
వంశమెల్లచెడును • వానికతన.

నాయనా! నీతండ్రిగారికి హితులమగుటచే, మాకు గూడ
గతులు గలిగినవి.

విద్యా—నాయనలారా! యిదంతయు మీరనచ్చుగాదా? ఆనా
డట్లుమమ్ము నాదరించకున్న, మాగతేమగును. ఎన్నిటి
కైన మీరే శరణ్యము.

పిల్లలు అందరు—అయ్యగారు! మన గోపాలుడు మన బడికి
వచ్చునా?

రామ—బాలకులారా! సర్వవిద్యాపారంగతుడగు గోపాలునకు
బడి యెందుకు.

రంగ—అయ్యా! అంతగొప్పవాడెట్లయ్యెను.

రామ—వేణుగోపాల కరుణచేత.

పిల్లలందరు—అట్లయిన మేమందరము వేణుగోపాలు సత్పించెద
దము. (శ్రీమద్రమారమణ గోవిందోహరి)

నర—అయ్యా భుక్తికివేళ యతిక్రమించుచున్నది. దయచే
యుడు. భోజనముజేసి మేమందర మటకు వత్తుము.
(నమస్కరించును)

విద్యా—(గై కొని దీవించి) నాయనలారా! మంచిది. అందరు
దయ యుంచవలెను.

(బాలకులందరు పెద్దకేకలతో మనగోపాలునకుజే)

(అని నిష్క్రమింతురు.)

పంచమాంకము—తృతీయరంగము.

శృంగారభవనము—ఆలయమును.

పరిచా—మా యజమాను లింకనురాలేదు. వంటలై సిద్ధము గాయున్నవి. మాదేవి విమలయైనను రాలేదు. (నీళ్లు చేతబట్టి నిలచియుందురు.)

(ముగ్గురువచ్చి)యీభవనముగోపాలభవనముఅనివ్రాసియున్నది

విద్యా—ఎవ్వరిదై యుండును.

విమ—చిత్రముగా యున్నదే.

గోపా—తండ్రీ మనదే.

పరిచారికలు—అయ్యా! యేమట్లాలోచించుచున్నారు. యిది మన భవనమే రండి (అని కాళ్ళమీాద నీళ్ళుపోయుదురు)

విమ—మీాయింటికి జనుము. గోపాలునర్చించి వత్తును.

గోపా— }
విద్యా— } (లోని కరుగుదురు)

(గోపాలునుద్దేశించి)

విమ—తండ్రీ! వేణుగోపాలా!

చ. పడపడి, యీాయఖండరస • భాసితమైనశిరిన్ మునింగి, నీ
పదములు గొల్వగాదగిన • భావముగల్గునో, గల్గకుండునో
సదమలమూర్తి, యీాకలుష • సాగరమైన ధనంబదేల, నీ
పదములెమాకొసంగియు కృ•పామతి బ్రోవుము, గోపబాలకా.

(ప్రత్యక్షమై)

వేణు—విమలాదేవి, నీవు బహు పుణ్యవంతురాలవు. యీనాటకమునకు కారణమీవు, నీభక్తిచేతనే, సపతికిగతి, నీసుతునకు హితవుచేకూడినది. నీవేమియు జేలనొందకుము, మీముప్వురిచ్చాలీల మసలుచు, అనంతరము వేరుశేయక పుణ్యము గూర్తును. నీకు జయమగుగాక ! యిక జనుము. (అంతర్ధానమగును)

(విమల నిష్క్రమించును.)

(పురజనులందరు చూడరాగా, వేణుగోపాల భవనమనివ్రాసిన శృంగారపు, హర్మ్యము గనసగును.

(ఆశ్చర్యపడుదురు.)

విమ—నాయనలారా ! రండి.

విద్యా—యిదంతయు మీదయ, యీ బాలకుని, యాతని మాతనుగా పాడుము. నేను తపమున కరిగెదను.

నర—అయ్యా ! అట్లయిన, యీ సర్వస్వమును, మన గోపాలునకు గట్టి, మీ యిచ్చవచ్చినరీతి జరించుడు. మేమందర మాతనినే ప్రభువుగా గొలచెదము.

విద్యా—సరే! అట్లనే జేయుడు.

(మృత్యుదేవత, దురాచారుడు, అనారోగ్యుడు ప్రవేశము.)

మృ—అయ్యా ! నమస్కారము.

దురా—స్వామి ! జోహారు.

అనా—అయ్యా ! వందనములు.

గోపా—అయ్యా! మీరలెవ్వరు.

మృత్యు—కుమారా! నేను మృత్యుదేవతను.

గోపా—నీవు మృత్యుదేవతవా? తల్లీ నమస్కారము. నిన్నన్యాగా భావించినందులకు క్షమించుము. వారలెవ్వరు.

మృత్యు—వారు నాపరిచారికలు. మేము చిరకాలమునుండి మీ తల్లి తండ్రిని, పిమ్మట మిమ్ములను వెంటాడించి, మా యుద్యమము నెరవేర్చుకొన యత్నించితిమి. దురాచారునకుగాని, అనారోగ్యునకుగాని, నాకుగాని యించుకేనియు తావు చిక్కలేదు. నీవెంతధన్యుడవు. క్రమముగా నీకు రాజ్యత్వము, పిమ్మట దేవత్వము, సిద్ధించును. నీవు గల ప్రదేశమున దురాచారముగాని, అనారోగ్యముగాని, మృత్యుభయముగాని గలుగ నేరదు. యిదిగో ఇవి స్వీకరించుము.

గోపా—(తలవంచి) చేతులు జోడించును)

మృత్యు—(అక్షతలు శిరమునవేసి) బాలకా! సింహాసన మధిష్టింపుము.

గోపా—తల్లీ! మిమ్ముల దెలసి మీకు చోటొసంగక, కష్టపెట్టినందులకీ దాసును క్షమించ వలయును.

దురా—నాయనా! గోపాలా!

సీ. నీకతంబున ప్రజా ♦ నీకంబులెల్ల స

దాచారవంతులై ♦ దనరుగాక!

నీకతంబున ప్రజా ♦ నీకంబులెల్లరు
నారోగ్యవంతులై ♦ యలరుగాక!
నీకతంబున ప్రజా ♦ నీకంబులెల్లరు
సద్వర్తనీతులై ♦ జెలగుగాక!
నీకతంబున ప్రజా ♦ నీకంబులెల్లరు
క్రూరమృత్యువు జిక్క ♦ కుంద్రుగాక!

గీ. నీకతంబున రాజ్యము ♦ నేలునట్టి
చక్రవర్తికి చిరకాల ♦ జీవమిచ్చి
గాచిరక్షించి సంతోష ♦ గరిమజూపి
పలుశ్రీ వేణుగోపాల ♦ బాలకుండు.

గోపా— స్వామీ. ధన్యోస్మి, ధన్యోస్మి.

(విమలావిద్యాధరులు చేరివకప్రక్కనిలచి)

విమ—
విద్యా— } మహాత్ములారా! మీకుకూడ మాయందను
గ్రహముకలిగినదా?

మృ—తల్లీ! నీవు కడుధన్యురాలవు, యీ నాటకంబున కంతకు
కర్తవు నీవే యీతని గనుటచేత నీ వంశము తరించినది.
యిక నీతని ప్రభువుగా నియమింతము.

అందరూ గోపాలుని సింహాసనముపై గూర్చుండ బెట్టుదురు.

(అందరు అక్షతలు జల్లి)

గోపాలునకుజే (యందురు పైనుండి పూలుగురియును)

(భరత వాక్యము)

మ. పతిభక్తిన్ జెడనీక! సత్పథమునన్ పాపంబురానీక శ్రీ
పతినెల్లప్పుడు నాత్మలోఁదలచు నా • పద్మాక్షివిద్యాధరుల్
గతిఁయోచించుచు బీదకాలమతి చ • క్కంబుచ్చివర్ధిల్ల
పతులన్ వారికుమారునిన్ సతతముం • పాలించు దేవుండిః

(అందరునిష్క్రమింతురు)

సంపూర్ణము.

మంగళం. మంగళం.



శ్రీరామాప్రెస్, రాజమండ్రి.


శ్రీరామాప్రెస్.
రాజమండ్రి.

14874